**CCE PF**
**CCE PR**

**ಕರ್ನಾಟಕ ಪ್ರೌಢ ಶಿಕ್ಷಣ ಪರೀಕ್ಷಾ ಮಂಡಳಿ, ಮಲ್ಲೇಶ್ವರಂ, ಬೆಂಗಳೂರು – 560 003**

**KARNATAKA SECONDARY EDUCATION EXAMINATION BOARD, MALLESWARAM, BANGALORE – 560 003**

**ಎಸ್.ಎಸ್.ಎಲ್.ಸಿ. ಪರೀಕ್ಷೆ, ಮಾರ್ಚ್ / ಏಪ್ರಿಲ್, 2017**

**S. S. L. C. EXAMINATION, MARCH / APRIL, 2017**

# ಮಾದರಿ ಉತ್ತರಗಳು

# MODEL ANSWERS

ದಿನಾಂಕ : 30. 03. 2017 ] **ಸಂಕೇತ ಸಂಖ್ಯೆ : 04-L**

Date : 30. 03. 2017 ] **CODE No. : 04-L**

## ವಿಷಯ : ಪ್ರಥಮ ಭಾಷೆ — ತೆಲುಗು

## Subject : First Language — TELUGU

**(ಹೊಸ ಪಠ್ಯಕ್ರಮ / New Syllabus)**

**(ಖಾಸಗಿ ಅಭ್ಯರ್ಥಿ + ಪುನರಾವರ್ತಿತ ಖಾಸಗಿ ಅಭ್ಯರ್ಥಿ / Private Fresh + Private Repeater)**

**[ ಗರಿಷ್ಠ ಅಂಕಗಳು : 125**

**[ Max. Marks : 125**

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మౌల్యమాపనం | అంకములు |
|---|---|---|
| | భాగ - ఎ<br>(గద్య, పద్య) | |
| | **ఒక వాక్యములో జవాబులు రాయండి :** | 16 × 1 = 16 |
| 1. | రామాయణంలో 'ఆనెగొంది'ని 'కిష్కింద' అనే పేరుతో పిలిచేవారు. | |
| 2. | ఇందు బింబానన ముఖంపై చీకటి కస్తూరి బొట్టు పెట్టాయి. | |
| 3. | 'కన్నీరొలుకంగ నామె కనలి వచించెన్'. ఆమె కుంతీదేవి. | |
| 4. | వజ్రనాభుడు ఇంద్రునిపై దండెత్తాడు. | |
| 5. | శకుంతల భర్త దుష్యంతుడు. | |

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మౌల్యమాపనం | అంకములు |
|---|---|---|
| 6. | కణ్వుడు ముని శ్రేష్ఠులలోనే ఇంద్రియాలను జయించిన వాడు. | |
| 7. | మొట్ట మొదటి భారతీయ విమాన చోదకుడు జె.ఆర్.డి. టాటా. | |
| 8. | వాణిజ్యవేత్త ఆదాయాన్ని పెంచేవాడు, సొంత ఉద్యోగం చేసుకొనేవాడు. | |
| 9. | రేపు మీద చూపున్నది ఒక్క యువతకు మాత్రమే. | |
| 10. | వాతావరణానికి సంబంధించిన సామెత 'కృత్తికలో విత్తితే కుత్తుకలు నిండవు'. | |
| 11. | కంబారగారికి అతని సమగ్ర రచనలకు జ్ఞానపీఠ ప్రశస్తి ఇవ్వబడింది. | |
| 12. | శీలమే నిజమైన భూషణం. | |
| 13. | పాము కాటుకు, తేలు కుట్టుకు చేయవలసిన చికిత్సలో రైతు నేర్పరి. | |
| 14. | తండ్రి మాట కోసం అడవులకు వెళ్ళినది రాముడు. | |
| 15. | పాండవులలో భీముడు కొంటె పిల్లవాడు, బలిష్టుడు, మోటుగాడు. | |
| 16. | బ్రహ్మాది సురులకు రాముడు పట్టాభిషిక్తుడైనట్లు కన్పించాడు. | |
| | **మూడు లేదా నాలుగు వాక్యాలలో జవాబులు రాయండి :** | $16 \times 2 = 32$ |
| 17. | మొట్ట మొదటి భారతీయ రోదసీ యాత్రికుడు రాకేష్ శర్మ. ఇతడు సోవియట్ రష్యా దేశం తరపున రోదసీ యాత్ర చేశాడు. | |
| 18. | స్వయం ఉపాధి కల్పనలో మూడు దశలుంటాయి :<br>1) ఆదాయ ఉత్పత్తి<br>2) సొంత ఉద్యోగం<br>3) వాణిజ్య విధానం | |
| 19. | బాహ్య శరీరం, అంతః శరీరం, బుద్ధి, మనస్సు, ఆత్మ అనేవి ఉత్తరోత్తరం బలీయాలు. | |
| 20. | సామెతల్ని సంస్కృతంలో సూక్తి, సుభాషితమని, తమిళంలో పళమొళీ (పాతమాట) అని, కన్నడంలో గాదె (లేక) నాణ్ణుడి అని, ఆంగ్లంలో 'ప్రావెర్బ్' అని అంటారు. | |

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మౌల్యమాపనం | అంకములు |
|---|---|---|
| 21. | భారతీయ జ్ఞానపీఠ సంస్థను 'టైమ్స్ ఆఫ్ ఇండియా' పత్రికా యాజమాన్యానికి చెందిన శ్రీమతి రమాజైన్, శ్రీ సాహు శాంతి ప్రసాద్ జైన్ దంపతులు 1944 వ సంవత్సరం కలకత్తాలో స్థాపించారు. | |
| 22. | వృద్ధులైన తల్లిదండ్రులకు ఎంతో జీవితానుభవం ఉంటుంది. ఏ కష్టానికి ఎలా స్పందించాలి, ఏ సమస్యలు ఎలా పరిష్కరించుకోవాలి, ఏ పాటకు ఏ తాళం వేయాలి, అనేవి వారికి అనుభవం. వారి సలహాలు, ఆదేశాలు ఎంతో విలువైనవి. కనుక పెద్దల మాట చద్దిమూట అనే సామెత ప్రచురమైంది. | |
| 23. | గంగాస్నానం పాపాలను పోగొట్టుతుంది. తుంగా పానం కూడా పాపాలను తొలగిస్తుందని అంటారు. ఇలా గంగా, తుంగా నదులు రెండూ సమానంగా గౌరవాన్ని పొందాయి. | |
| 24. | ఇరులు (చీకట్లు) నిశ అనే స్త్రీ భుజాల మీద ఎక్కి శిరస్సు మీద నిలబడి, నక్షత్రాలనే స్త్రీల చెక్కిళ్లను స్పృశించి, ఆకాంశలోకి పాకి, చంద్రుని తాకి, కొండలలో దూకి, మెల్లగా భూమి మీద అడుగు పెట్టాయి. | |
| 25. | కర్ణుడు కుంతీదేవితో ఓ తల్లీ! నీవు మహా పరాక్రమ వంతులైన కుమారులను కన్న క్షత్రియ మాతవు. పాండురాజుగారి దేవేరివి. ఇదంతా చూస్తుంటే నాకు ఇంద్రజాలంగా కనబడుతోందని అన్నాడు. | |
| 26. | రైతులో ఎద్దులు తోలేడి వేళ ఈశ్వర స్వరూపం, విత్తనాలు చల్లునపుడు బ్రహ్మ, పంట కుప్పలువేయు వేళ మహా విష్ణువు రూపం దాగి ఉంది. | |
| 27. | కూరను ఎంత భాగా వండినప్పటికీ తగి నంత ఉప్పు లేకపోతే ఆకూర రుచిగా ఉండదు. అలాగే ఎంత చదువుకొన్నప్పటికీ ఆ చదువు నందలి సారాన్ని గ్రహించకపోతే ఆ చదువు నిరర్థకం. | |
| 28. | ఆవు తన దూడతో పుట్టాక చావు తప్పదు, వ్యర్థంగా ప్రాణం విడవడం కంటే, సజ్జనులకు కీర్తిని తెచ్చే ఉపయోగం కలిగించే చావు మంచిదని చెప్పింది. | |
| 29. | ఫల్గునుడు (అర్జునుడు) నార వస్త్రాలు ధరించి, ఆకులు అలములు తింటూ, ఆ-ఘోరారణ్యంలో ఆపదల మధ్యలో బాధపడుతున్నాడని కర్ణుడు దుర్యోధనునితో చెప్పెను. | |
| 30. | పులి జూదము పల్లెటూరి రైతు కుటుంబమువారు మక్కువతో ఆదరించెడి ఆట. పాచిక లాట, చదరంగం, పచ్చీసు మొదలైనవి కూడా రైతుకు ఇష్టమైన ఆటలు. | |

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మౌల్యమాపనం | అంకములు |
|---|---|---|
| 31. | కంబార రచనలు ఆంగ్లం, హిందీ, మరాఠి, తెలుగు, తమిళం, కొంకిణి, పంజాబ్, మలయాళం మొదలైన భాషలలోనికి అనువదింపబడ్డాయి. | |
| 32. | కత్తిని వీరమనాయనికి ఇస్తూ రాయలు మదాంధుడగు రాజద్రోహియైన నాగమ నాయడుని సజీవముగా బంధించిగాని, అతని శిరమునుగాని తెమ్ము. ఇవేమా ఆశీస్సులు, విజయము కల్గుగాక అని అనెను. | |
| | సందర్భములను వివరించండి : | 6 × 3 = 18 |
| | కవి పరిచయం | 1 మార్కు |
| | సందర్భము | 1 మార్కు |
| | వివరణ | 1 మార్కు |
| | మొత్తం | 3 మార్కులు |
| 33. | *కవి పరిచయం :* పై వాక్యము గోన బుద్ధారెడ్డి రచించిన 'త్రిజటా స్వప్నం' పాఠంలోనిది.<br>*సందర్భం :* త్రిజట రాక్షస స్త్రీలతో చెప్పు సందర్భములోనిది.<br>*వివరణ :* త్రిజట రాక్షస స్త్రీలతో నేనొక కల గన్నాను. వినండి శ్రీ రాముడు ఏనుగు మీద వచ్చి సీతాదేవిని ఎక్కించుకొని పోవటాన్ని చూశాను. అని చెప్పటం దీని భావం. | |
| 34. | *కవి పరిచయం :* పై వాక్యము పింగళిసూరన రచించిన 'విన్నపం' పాఠంలోనిది.<br>*సందర్భం :* వజ్రనాభుడు ఇంద్రునితో పలికిన సందర్భములోనిది.<br>*వివరణ :* వజ్రనాభుడు ఇంద్రునితో ఓ ఇంద్రా! కశ్యపుని సంతానమైన మీకు, దానవులమైన మాకు రాజ్యాధికారం సమానమే కదా! ఇందంతా అర్థం చేసుకొని రాజ్యాన్ని వదలి వెళ్ళిపో. లేకుంటే వీరంతా నా చేతిలోని మనుషులు. ఇప్పుడే నిన్ను చంపగలనని చెప్పుటయేదీని భావం. | |
| 35. | *కవి పరిచయం :* పై వాక్యము శ్రీ పి.వి. చలపతిరావు రచించిన 'మితవ్యయం' పాఠంలోనిది.<br>*సందర్భం :* రచయిత ధనం గొప్పతనాన్ని పాఠకులకు తెలుపు సందర్భంలోనిది.<br>*వివరణ :* ఈ లోకమున సర్వ సుఖ దుఃఖములకు ధనమే మూలకారణం. అని | |

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మౌల్యమాపనం | అంకములు |
|---|---|---|
| | దీని భావం. | |
| 36. | కవి పరిచయం : పై వాక్యము డా. అంతటి నరసింహం రచించిన 'భువన విజయం' పాఠంలోనిది.<br>సందర్భం : అప్పాజీ రాయలుతో వీరమ నాయని గురించి చెప్పు సందర్భంలోనిది.<br>వివరణ : రాజద్రోహి అయిన నాగమనాయని బంధించుటకు వీరమ నాయడు నేనున్నానని రాయలుతో చెప్పెను. అందులకు రాయలు నాగమనాయడు నీ తండ్రిగదా! అని పలుకగా ఈ శరీరం మాత్రమే తండ్రి నుండి వచ్చినది. అని చెప్పెను. అందులకు అప్పాజీ రాయలుతో 'గుణములే పూజా స్థానములు' ప్రభూ! అని చెప్పటం దీని భావం | |
| 37. | కవి పరిచయం : పై వాక్యం పిల్లల మర్రి పినవీర భద్రుడు రచించిన 'మమకారం' పాఠంలోనిది.<br>సందర్భం : కణ్వుడు శకుంతలతో పలికిన సందర్భంలోనిది.<br>వివరణ : కణ్వుడు శకుంతలతో ఇక మీదట నామీద నీకున్న ప్రేమను అత్త వారింటిలోని పెద్దలవైపు, బంధువుల స్త్రీలపైన చూపుము. ఇక్కడి విషయాలు ప్రస్తావన చేయక నిత్యం నీ భర్త సేవలో మునిగి పోయి. నాకు ఎలా కీర్తిని తెస్తావో కదా! అని చెప్పటం దీని భావం. | |
| 38. | కవి పరిచయం : కల్పనా చావ్లా పాఠంలోనిది.<br>సందర్భం : కల్పనా చావ్లా కన్న కలలను తెలియచేయు సందర్భంలోనిది.<br>వివరణ : కల్పనా చావ్లా ఆకాశపు రహస్యాలను అవగతం చేసుకోవాలని, గగనగామియై గ్రహాంతర యానం చేసి గ్రహాల గుట్టు మట్లు వరట్టు చేయాలని, ఆకాశపుటంచులు తాకాలని, పుట్టి బుద్ధెరిగిన నాటి నుండి కలలు కనింది. అని దీని భావం. | |
| | **కవి కాలము, బిరుదము మరియు రచనలు రాయడం :** | $2 \times 3 = 6$ |
| | కవి, కాలం | 1 మార్కు |
| | బిరుదం | 1 మార్కు |
| | రచనలు | 1 మార్కు |
| | మొత్తం | 3 మార్కులు |

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మౌల్యమాపనం | అంకములు |
|---|---|---|
| 39. | కవి : శ్రీ దేవులపల్లి రామానుజరావు<br>జననం : 26-8-1917 వరంగల్లులో జన్మించారు<br>రచనలు : పచ్చతోరణం, నవ్యకవితా నీరాజనం, వ్యాస మంజూష మొదలగునవి<br>విశేషాలు : ఆంధ్ర ప్రదేశ్ సాహిత్య అకాడెమికి కార్యదర్శిగా ఉన్నారు | |
| 40. | కవి : ఎఱ్ఱాప్రెగ్గడ<br>కాలము : 14 వ శతాబ్దికి చెందినవాడు<br>బిరుదు : శంభుదాసుడు, ప్రబంధ పరమేశ్వరుడు<br>రచనలు : నృసింహ పురాణం, హరివంశం, భారతారణ్య పర్వశేషం | |
| | **క్రింది పద్యమును పాదభంగం లేకుండా రాయండి :** | 1 × 4 = 4 |
| | ప్రతి పాదమునకు | 1 మార్కు |
| | నాలుగు పాదములకు | 4 మార్కులు |
| 41. | ఆపదలందు ధైర్యగుణ మంచిత సంపదలందుఁ దాల్మియున్<br>భూపసభాంతరాళమునఁ బుష్కలవాక్చతురత్వ, మాజి బా<br>హాపటు శక్తియున్, యశమునం దనురక్తియు విద్యయందు వాం<br>ఛాపరి వృద్ధియున్, బ్రకృతి సిద్ధగుణంబులు సజ్జనాళికిన్.<br>లేదా<br>తనకున్‌గాని ధనంబదేల ? ముదిమిన్ దన్ బ్రోవగాలేని నం<br>దనుఁడేలా ? తటిరానివాన మరి రాఁదానేల ? కష్టస్థితిన్<br>గనరాకుండిన బంధువేల ? సమయానన్ జేతికిన్ జిక్కు<br>తృణమే మేరుసమంబుగాదె! గిరీశా! యీశాన సోమేశ్వరా! | |
| 42. | **పద్య సారాంశమును రాయడం :**<br>ఓ కష్టజీవి! (రైతన్న) హానికరమైన పల్లేరు ముళ్ళ పొదలను చివళ్ళ కంటా దున్నివేయి. పరిశీలించి మెరక పల్లాలను చదును చేసి, పంటలు పండించి మాకు సంతోషాన్ని కలుగజేయుము. | 1 × 4 = 4 |

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మౌల్యమాపనం | అంకములు |
|---|---|---|
| | **ఎనిమిది లేదా పది వాక్యములలో జవాబులు రాయడం :** | 2 × 4 = 8 |
| | విషయానికి | 3 మార్కులు |
| | భాషాశైలికి | 1 మార్కు |
| | మొత్తం | 4 మార్కులు |

43. ఆవు తనదూడతో ఓ నాయనా! నిన్ను కని ఇన్ని-ది నాలుగ పాలిచ్చి పెంచాను. నీకు నాకు ఋణం తీరిపోయింది. ఇకపై నన్నెప్పుడూ గుర్తుకు తెచ్చుకోకు. నాపై ఆశలు వదలుకో అని, పొలంలో ఒంటరిగా తిరుగాడవద్దు. ఇంటికి తొందరగా రమ్ము. పొడిచేగోవుల వెంబడి పోవద్దు. గుంపులో దూరి కలబడవద్దు.

నూతుల దరులలోను, లోతైనచోట్ల ఎంత లేత గడ్డి ఉన్నా, ఆశతో దాన్ని మేయటానికి వెళ్ళవద్దు. అపాయకరమైన జీవులున్న నీటిని తాగడానికి వెళ్ళవద్దు. తామర తూడులోని దారం, గడ్డిపోచ, దూది, భూమిపై ఎగిసిన ధూళి ఎంతో తేలిక. అలాగే తల్లి లేని బిడ్డ అన్నా చాలాతేలిక. అని ఆవు దూడకు హితవచనాలు చెప్పింది.

*లేదా*

ఆవు పులికి ప్రదక్షిణ చేసి పులి చెప్పిన మాటలు తలచుకొంటూ దూడకు పాలివ్వడానికి పరిగెడుతూ దూడ వద్దకు వచ్చింది. పాలు దూడ త్రాగుతున్నంత సేపు కదలకుండా రాతిగోవు వలె ఉంది. తాను పులికి ఆహారంగా అయిపోతే తల్లి లేని తన బిడ్డ ఎన్ని కష్టాలు పాలవుతాడోనని ఆలోచించింది. నా-కు మారుడు నేను తనని వదలి వెళ్ళిపోతుండటం ఎరుగడు. ఆపులి ఆకలి గొని ఉంటుంది. ఆలస్యం చేస్తే నేను మాట తప్పానని భావిస్తుంది. కావున తన దూడకు కొన్ని హితవచనాలు చెప్పింది.

ఈ మాటలు విన్న దూడ తల్లితో అమ్మా మన యజమాని డబ్బుకోసం నిన్ను ఎవరికైనా అమ్మినాడా ? అని ప్రశ్నించింది. ఆవు మన యజమాని నన్ను ఎవ్వరికి ఇవ్వటం లేదు. నేనే వెళుతున్నానని వివరించి చెప్పింది. ఆ మాటలు విని దూడ విలవిల లాడి పోయింది. ఏడుస్తున్న దూడను దగ్గరకు చేర్చుకొని దూడ తలపై తన ముఖాన్ని ఆనించి నాయనా! పుట్టాక చావు తప్పదు. వ్యర్థంగా ప్రాణం విడవడం కంటె, సజ్జనులకు కీర్తిని తెచ్చే ఉపయోగం కలిగించే చావు మంచిది కదా! కాబట్టి నన్ను పంపించమని చెప్పి వెంటనే పులి వద్దకు ఆవు వెళ్ళింది.

44. పాండు కుమారులు మంచి తెలివి తేటలు కలవారు. సహజముగనే వినీతులు. ఉన్నది పరగృహము కావున అణగి, మణగి మెలగుచు, తాతగారికిని, పెద తండ్రిగారికిని, పెద్దలకు, చుట్టాలకు తలలోని నాల్కలై అందరి మన్ననలకు పాత్రులైనారు. దానికి

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మౌల్యమాపనం | అంకములు |
|---|---|---|

తోడు చదువు సంధ్యలయందు, సాము గరిడీలయందు కౌరవుల కంటె వారు మేలుగ నుండుట కౌరవులకు ఈర్ష్య ఎక్కువైనది.

పాండు కుమారులలో భీముడు కొంటె పిల్లవాడు, బలిష్టుడు, మోటుగాడు. వాడు కురు కుమారులను బాల్య క్రీడలలో పలుమార్లు పరిభవించి పరిహసించుచుండెడి వాడు.

జలకేళి వేళలలో భీముడు రెండు చంకల క్రిందను పదేసి మంది నిరక బట్టుకొని, నీట ముంచి అదిమి పట్టి, వారూపిరాడక ఉక్కిరి బిక్కిరి యగుచుండుటను చూచి, వదలి నవ్వెడి వాడు. నియుద్ధ క్రీడలలో దుర్యోధన దుశ్శాసనులను పిడుగుల వంటి తన పిడిగ్రుద్దులతో మిక్కిలి నొప్పించెడివాడు. కౌరవులందరూ ఏకముగా కలిసినను, పట్టు పడక గున్న యేనుగు వలె వారినందరిని కూలద్రోసి కుమ్మి కుమ్మి ఘోష పెట్టెడి వాడు. ఒక మారు కౌరవులు కొందరు పండ్ల కొరకు చెట్టెక్కియుండగా జూచి భీముడా చెట్టును బిట్టుగా తన్నినాడు, ఆ తన్నుతో కాయలతో పాటు కౌరవులు జలజల రాలి పడినారు. ఇవి పిల్ల చేష్టలు కాని భీముడు ద్రోహబుద్ధితో చేసిన పనులు కావు. కాక పోయినను బాధాకరములే గదా! భీముని బల సాహసములను, దుడుకు తనమును దుర్యోధనునకు దుస్సహములైనవి. భావి కాలమున తమ రాచరికమున కడ్డు తగలక పోరన్న భావమును కలిగినది. ఈ విధంగా కౌరవ పాండువుల మధ్య కలహం ఆరంభమైనది.

*లేదా*

ఒక నాడు కౌరవులు వనభోజనోత్సవ మొకటి కల్పించి, దుర్యోధనుడు మంచి మాటలతో భీముని నుబ్బించుచు, నూరించుచు కాల కూటము కలిపియున్న భోజనమును వడ్డించినాడు, విష ప్రభావము వలన భీముడు మృత ప్రాయుడైనాడు, కాళ్ళు చేతులు కట్టించి భీముడి వలన పీడ విరుగడైనదని గంగలో విసిరి వేచినారు.

గంగలో పడిన భీముడు నాగలోకము చేరినాడు. అక్కడ కొన్ని విష నాగములు భీముని కాటు వేసినవి. ఆ కాటు వలన అతని ఉదరములోని విషము విఱిగి పోయినది. భీముడు బంధములు ద్రెంపు కొన్నాడు, ఇంతలో ఆర్యకుడను నాగముఖ్యుడచటికి వచ్చినాడు, అతడు కుంతి తండ్రియైన శూరసేనుని తాత. అతడు భీమున్ని ఎక్కువగా ఆదరించి సర్వ విషహరమును, బలకరమునైన రస మొకటి యిచ్చి త్రావించినాడు. నాగరాజయిన వాసుకి భీమునకు రత్నరాసులు బహుమతిగా నొసగి పంపించినారు. భీముడార్యక దత్త రస మహిమ చేత నాగాయుత బలుడైనాడు.

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మౌల్యమాపనం | అంకములు |
|---|---|---|
| 45. | అపరిచిత గద్య ప్రశ్నలకు జవాబులు రాయడం : (ప్రతి జవాబుకు 1 మార్కు) | 4 × 1 = 4 |
| | అ) సూర్యుడి నుంచి జీవులకు వెలుగు, వేడి లభిస్తుంది. | |
| | ఆ) భూమి సూర్యుడికి పుట్టింది. | |
| | ఇ) సూర్యుడు భూమిని, జీవ జలాన్ని పుత్ర వాత్సల్యంతో చూసుకొనుచున్నాడు. | |
| | ఈ) సూర్యుడు జీవుల మనుగడకు మూలాధారం. | |
| | **భాగ - బి** (వ్యాకరణం, అలంకారం, చందస్సు) | |
| | సరియైన జవాబును ఎన్నుకొని రాయడం : (ప్రతి జవాబుకు 1 మార్కు) | 10 × 1 = 10 |
| 46. | (ఏ) కీర్తి | |
| 47. | (బి) గుర్రము | |
| 48. | (సి) కరము | |
| 49. | (డి) దివ్వె | |
| 50. | (డి) సంబరం | |
| 51. | (బి) సవర్ణదీర్ఘ సంధి | |
| 52. | (ఏ) ద్వంద్వ సమాసం | |
| 53. | (సి) పంచమీ విభక్తి | |
| 54. | (బి) న, జ, భ, జ, జ, జ, ర | |
| 55. | (ఏ) వేడ్క | |
| | కింది వాటికి పద సంబంధాలు : (ప్రతి జవాబుకు 1 మార్కు) | 4 × 1 = 4 |
| 56. | గుణములు | |
| 57. | పర్వములు, పర్వాలు | |
| 58. | సరళములు | |
| 59. | అధర్మం | |

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మౌల్యమాపనం | అంకములు |
|---|---|---|
| 60. | పద్య పాదమునకు గణవిభజన చేసి, యతిని గుర్తించి ఏ పద్య పాదమో తెలుపుము :<br>భ \| ర \| స \| భ \| భ \| ర \| వ<br>U I I \| U I U \| I I I \| U I I \| U I I \| U I U \| I U<br>వారిజ \| నేత్రయే \| నిపుడు \| వచ్చుచు \| నుండియ \| లౌకికా \| ద్భుతా<br>లక్షణాలు :<br>1) పై పాదమునందు 'భ, ర, న, భ, భ, ర, వ' అను గణములున్నవి<br>2) ప్రతి పాదమునందు 20 అక్షరములు కలవు<br>3) 10 వ అక్షరం యతి స్థానం<br>4) ప్రాస నియమము కలదు<br>5) పై పాదము 'ఉత్పలమాల' వృత్తానికి చెందినది | 1 × 3 = 3 |
| 61. | **అలంకారమును వివరించండి :**<br>1) ఉపమేయం : పంపా సరోవరం<br>2) ఉపమానం : రతనాల కంబళము<br>3) ఉపమావాచకం : వలె<br>4) సమాన ధర్మం : కనబడుచున్నది<br>ఉపమానోపమేయములకు మనోహరమైన పోలికను వర్ణించుట వలన ఇది 'ఉపమాలంకారం'. | 1 × 3 = 3 |
| | **భాగ - సి**<br>**(సామెత, లేఖ మరియు వ్యాసం)** | |
| 62. | **సామెతలను వివరించడం :** | 1 × 3 = 3 |
| | సామెత విశిష్టతకు | 1 మార్కు |
| | ఉదాహరణకు | 1 మార్కు |
| | భాషాశైలికి | 1 మార్కు |
| | మొత్తం | 3 మార్కులు |
| 63. | **ఒకదానికి లేఖ రాయడం :** | 1 × 5 = 5 |
| | స్థలం, తేది, సంబోధన | 1 మార్కు |
| | విషయానికి | 2 మార్కులు |
| | ముగింపు | 1 మార్కు |
| | చిరునామా | 1 మార్కు |
| | మొత్తం | 5 మార్కులు |

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మౌల్యమాపనం | అంకములు |
|---|---|---|
| 64. | **ఒక వ్యాసమును రాయడం :** | 1 × 5 = 5 |
| | ఉపోద్ఘాతము | 1 మార్కు |
| | విషయానికి | 3 మార్కులు |
| | ముగింపు | 1 మార్కు |
| | మొత్తం | 5 మార్కులు |